BHARATH SAMACHAR DIGITAL

12, డిసెంబర్ 2025, శుక్రవారం భారత్ సమాచార్

గీతంలో ‘రక్షణ సాంకేతికతలో పురోగతి’పై చర్చాగోష్ఠి

భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈనెల 18-19వ తేదీలలో అంతరిక్షశాస్త్రం, రక్షణ సాంకేతికతలో పురోగతి అనే అంశంపై రెండురోజుల జాతీయ చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని కార్యక్రమ నిర్వాహకురాలు (కన్వీనర్) ప్రాఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ శుక్రవారం వెల్లడించారు. అంతరిక్షశాస్త్రం, రక్షణ సాంకేతిక పరిజ్ఞానాలలో ఉద్భవిస్తున్న ధోరణులు, ఆవిష్కరణలు, సహకార అవకాశాలను చర్చించడానికి నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రాఫెసర్ ప్రీతి వివరించారు.

ఐఐటీ హైదరాబాదులోని డీఆర్‌డీవో-పరిశ్రమ-విద్యా సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డీఐపీసీవోఈ) డైరెక్టర్ డాక్టర్ జి.రామగురు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్ ప్రారంభోత్సవంలో హైదరాబాద్ గీతం యూనివర్సిటీ అదనపు ఉపకులపతి ప్రాఫెసర్ డీఎస్ రావు, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రాఫెసర్ వీ.రామశాస్త్రి తదితరులు పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. ఈ సెమినార్‌ను ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ సమన్వయం చేస్తారని కన్వీనర్ తెలిపారు.

© 2025 Bharath Samachar